


## గుజ్జ గ్రామానికి ఆర్టీసీ బస్సులుపునరుద్ధరించాలి: సిపిఎం

సాయి సూర్య
తెలంగాణ జిల్లాలు
శనివారం 08 మార్చి 2025 | పేజీలు : 4




# నీటి వ్యాపారం పై నిఘా ఏది?

మాయా జలం : మంచినీటి పేరిట మహా మోసం

అనుమతులు లేకుండా వాటర్ ప్లాంట్లు

జనరల్ వాటర్ నే మినరల్ వాటర్ గా అమ్మకం .

నరైన అనుమతులుండవ్, పరిశుభ్రత అనలే ఉండదు.

నాణ్యతకు నీళ్లొదిలిన వ్యాపారులు .. లక్షలో వ్యాపారం.

అక్రమార్కులపై చర్యలు శూన్యం నీళ్లే కదా అరి తాగితే రోగాల పాలే. ఆరోగ్యానికి శావంలా నీటి శుద్ధి కేంద్రాలు.

తుర్కయంజాల్ సూర్య టుడే :మేము చాలా ఆరోగ్యం గా ఉన్నాం,మినరల్ వాటర్ మాత్ర మే తాగుతాం అనుకుంటున్నారా.. అయితే మీరు తాగేది మినరల్ వాటర్ కాదు.. జనరల్ వాటరే అనేది మరిచిపోవద్దు. అదేంటి పది రూపాయలకే స్వచ్ఛమైన తాగునీటిని పలానా వాటర్ ప్లాంట్ల వారు అంది స్తున్నారు కదా అంటారా... ఆ నమ్మకం కూడా వమ్ముకానోచ్చు. ఎందుకంటే మీ ఇంటికి చేరుతున్న మినరల్ వాటర్ ఎంత స్వచ్ఛమో ఆ సరఫరాదారుడికే తెలియదు. ఈ విషయం చాలా మందికి తెలియదు. తుర్కయంజాల్ పురపాలక సంఘంలో మినరల్ వాటర్ ప్లాంట్ల పేరుతో ఎక్కడ పడితే

మిగతా 4లో

## మహిళలు అన్ని రంగాలలో సాధికారత సాధించినప్పుడే నిజమైన మహిళా దినోత్సవం

జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి.



# గుజ్జ గ్రామానికి ఆర్టీసీ బస్సులుపునరుద్ధరించాలి: సిపిఎం

## రీజనల్ మేనేజర్ కు సీపీఐ(ఎం) వినతి

చండూర్ మార్చి 7 (సూర్య టుడే): గుజ్జ గ్రామానికి నార్కట్ పల్లి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ను పునరుద్ధరించడంతో పాటు ప్రస్తుతం నడుస్తున్న నల్లగొండ డిపోకు చెందిన బస్సును గ్రామం లోపలికి వెళ్లి తిరిగి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం సీపీఐ(ఎం)నాయకులు నల్లగొండ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు నారి ఐలయ్య, బండ శ్రీశైలం మాట్లాడుతూ కరోనాకు ముందు నార్కట్పల్లి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఉదయం 6.30 గంటలకు నార్కట్పల్లి నుంచి బయలుదేరి బ్రాహ్మణ వెల్లేముల, పలివెల, గుజ్జ, సర్వేలో గ్రామాల మీదగా చౌటుప్పల్ కు వెళ్లి తిరిగి అదే గ్రామాల మీదగా నార్కట్పల్లికి చేరుకునేది అన్నారు. ఉదయం సాయంత్రం ఇలా రోజుకు రెండు పర్యాయాలు తిరిగేదన్నారు. ప్రస్తుతం నడుస్తున్న నల్లగొండ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు గ్రామం లోపలికి వెళ్లి హైదరాబాదులోని దిల్కుఖునగర్ వరకు పెల్లి తిరిగి వచ్చేదన్నారు. కరోనా సమయంలో బంధయిన ఈ బస్సులు తిరిగి నల్లగొండ డిపోకు చెందిన బస్సు ప్రారంభమైనప్పటికీ నార్కట్పల్లి డిపోకు చెందిన బస్సు ప్రారంభం కాలేదన్నారు. వాణిజ్య పంటలకు కేంద్రమైన గుజ్జ గ్రామానికి బస్సు సౌకర్యాలు లేకపోవడం వల్ల పండించిన పంటలను అమ్ముకునేందుకు రైతులు, విద్యాబుద్ధులు నేర్చుకునేందుకు ఇతర ప్రాంతాలకు వెళ్లే విద్యార్థులు,వివిధ అవసరాల కోసం వెళ్లే ప్రజలకు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. నార్కట్ పల్లి ఆర్టీసీ బస్సులు తిరిగి పునరుద్ధరించాలని, నల్లగొండ నుంచి వస్తున్న బస్సులు గ్రామంలో పలికి రప్పించాలని కోరుతూ శుక్రవారం ఆరంభకు వినతిపత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారీ ఐలయ్య,గుజ్జ గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, నారాయణపురం మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి, గుజ్జ మాజీ సర్పంచ్ చాడ నరసింహ, ఉప సర్పంచ్ వెలిజాల గోపిక, రైతు సంఘం నాయకులు బొమ్మగాని శంకరయ్య, మహిళా సంఘం నాయకురాలు కుకుడాల మంగమ్మ తదితరులు ఉన్నారు.

# ఘనంగా చండూరులో రథోత్సవం



చండూర్ మార్చి 7 (సూర్య టుడే): చండూరులోని మార్కండేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం విమాన రథోత్సవం ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున స్వామివారి దర్శనం చేశారు. చండూరు సిఐ వెంకటయ్య, ఎస్సై వెంకన్న, పుర ప్రముఖులు హాజరై స్వామివారి బ్రహ్మోత్సవాల్లో పాలుపంచుకున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన భజన, కోలాట ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది. బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సౌకర్యాలు కల్పించినట్లుగా ఉభయ దేవాలయాల చైర్మన రావిరాల నగేష్ తెలిపారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



చండూర్ మార్చి 7 (సూర్య టుడే): గట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో ఘనంగా స్వయం స్వపరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ముఖ్యమంత్రి, ఎంపీ, ఎంఎల్ఏ, వివిధ రకాల అధికారులుగా, ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మహేష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకను వెలికి తీసేందుకు ఇలాంటివి ఉపకరిస్తాయన్నారు. తదనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు స్వప్న, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పారిజాత, తదితరులు పాల్గొన్నారు.

# ఆశ వర్కర్ ను అత్యాచారం చేసి, హత్యా యత్నం చేసిన దుండగున్ని శిక్షించాలి

## అత్యాచారానికి గురైన ఆశా వర్కర్ కు న్యాయం చేయాలి.

## సిఐటీయూ ఆధ్వర్యంలో దుండగునీ దిష్టిబొమ్మ దగ్ధం.



జహీరాబాద్, సూర్య టుడే న్యూస్ మార్చి 7 జగిత్యాల జిల్లాలో ఆషా వర్కర్ పై అత్యాచారాన్ని నిరసిస్తూ శుక్రవారం జహీరాబాద్ లో దుండగుని దిష్టిబొమ్మ దగ్ధం చేసారు. ఈసందర్భంగా సీఐటీయూ సహాయ కార్యదర్శి ఎస్. మహిపాల్ మాట్లాడుతూ మహిళలకు, మహిళా కార్మికులకు రోజురోజుకు రక్షణ లేకుండా పోతోందని, అందులోనూ ఆషా వర్కర్లు రాత్రింబవళ్ళు తిరగాల్సి వస్తుందని, అక్కడ కూడా ఆ ఆషా వర్కర్ డ్యూటీ చేసి వెళుతున్నప్పుడే ఘటన జరిగిందనీ, దుండగున్ని అక్కడ పోలీసు లు అరెస్టు చేసి శిక్షించకుండా కాలయపన చేయడం సరైంది కాదని అన్నారు. తక్షణమే దుండగున్ని శిక్షించి, ఆషా వర్కర్ ను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులూ యశోద, శ్యామల, పూజ, చంటి, కృష్ణ తదితరులున్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా



(నందిగామ సూర్య టుడే మార్చ్ 7)
పవిత్ర రంజాన్ ఉపవాస దీక్షలో ఉన్న నిరుపేద ముస్లిం సోదరులకు శుక్రవారం నందిగామ సదర్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కేశమోని శ్రీనివాస్ యాదవ్ రంజాన్ తోఫా ( కిట్లు) అందజేశారు. సేవా దృక్పథంతో ముందుకు సాగుతున్న సదర్ శ్రీనును ముస్లిం మత పెద్దలు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## చందు నాయక్

### యాచారం ఎంపీ ఓ శ్రీలతకు వినతి పత్రం అందజేత



యాచారం సూర్య న్యూస్ (మార్చి 07):.
తెలంగాణ రాష్ట్ర గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని యాచారం ఎంపీ ఓ శ్రీలతకు వినతిపత్రం అందించారు. శుక్రవారం ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ చందనాయక్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులందరినీ పర్మనెంట్ చేసి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.

జీవో నెంబర్ 51 ని సవరించి మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని అన్నారు. కారోబార్ లను బిల్లు కలెక్టర్లుగా నియమిం చాలన్నారు. బకాయిల వేతనాలను చెల్లించాలని యాచారం ఎంపీఓను కోరారు. తక్షణమే గ్రామపంచా యతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటి నాయకులు బోడ కృష్ణ, కుర్ర నరేందర్, బుగ్గ రాములు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో సాధికారత సాధించినప్పుడే నిజమైన మహిళా దినోత్సవం

(మొదటి పేజి (తరువాయి)

రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 7 శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలోజిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ముఖ్య అతిధిగాపాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మాట్లాడుతూ మార్పు అనేది ఇంటి నుండే ప్రారంభం కావాలని అన్నారు. విశ్వంలో చాలా గ్రహాలు ఉన్నాయని, భూమి పైన మాత్రమే ప్రాణం ఉన్న జీవులు జీవిస్తున్నాయని, అందులో మానవ జీవితం చాలా ఉత్తమమైందని తెలిపారు. ఆడ,మగా కలిసి ప్రయాణిస్తేనే అర్థం, పరమార్థం, స్త్రీ పురుషులిద్దరు ఒక బండికి జోడెద్దులుగా ప్రయాణం చేసినప్పుడే సమాజంలో ముందుకు వెళ్ళడం జరుగుతుందన్నారు. కుటుంబానికి మూలం కుటుంబంలో ఉన్న మహిళ అని, కుటుంబంలోని ప్రతి విషయంలో మహిళ సమతుల్యత కలిగి ఉంటుందని అన్నారు. కొన్ని ప్రాంతాల్లో నేటికీ మహిళలను తక్కువగా చూడటం జరుగుచున్నదని, ఇప్పుడిప్పుడే మహిళలకు చదువుపరంగా, ఆర్థికపరమైన విషయాలలో సమానంగా అవకాశాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. అబ్బాయిలను అమ్మయిలను సమానంగా పెంచాలని, పిల్లలకు విలువలతో కూడిన విషయాలు నేర్పించాలని అన్నారు. కుటుంబం, కుటుంబంలోని బంధాలు, విలువలు మర్చిపోకుండా ఉన్నప్పుడే సమాజాన్ని కాపాడుకోగలమని అన్నారు. మహిళలు తమ ఆరోగ్యం పై శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రభుత్వం మహిళలకు అందించే ప్రతిఫలాలను మహిళలు అందిపుచ్చుకునేలా ప్రభుత్వరంగంలో ఉన్న మనందరం కృషి చేయాలన్నారు. జిల్లాలో 1/3 వంతు మహిళా అధికారులు పని చేస్తున్నారని, అందరూ బాగా పని చేస్తూ జిల్లాను ముందుకు తీసుకెళ్లడంలో మహిళా అధికారుల సహకారం ఎంతైన ఉందని తెలిపారు. మహిళలు ఏదైన సాధించగలరాని తెలిపారు.



## రైతు అభివృద్ధి కోసం కృషి

**-రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి**
**-రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి**
**-యాచారం రైతు వేదికలో రైతులతో ముఖాముఖి సమావేశం**



యాచారం సూర్య న్యూస్ (మార్చి 07):. రైతుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి అన్నారు. శుక్రవారం యాచారం రైతు వేదికలో రైతులతో ముఖాముఖి మండల వ్యవసాయ అధికారి రవినాథ్ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా అయినా మాట్లాడుతూ... రైతు ఆర్థికంగా అభివృద్ధి చెందితనే , దేశం ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి దశలో ముందుకెళుదని ఆయన ఆశా భావం వ్యక్తం చేశారు. మండల పరిధిలో గడ్డ మల్లయ్య గూడ, చౌదర్పల్లి, మొండి గౌరెల్లి, వ్యవసాయ ఉద్యానవన మార్కెటింగ్ శాఖలో సమన్వయంతో కూరగాయల, ఆకుకూర రైతులతో ముఖాముఖి సమావేశంలో పలు అంశాల పైన మాట్లాడారు. ఈ గ్రామాలను పైలెట్ ప్రాజెక్టులో భాగంగా తీసుకున్నారు. కూరగాయలు, ఆకుకూరల సాగులో సమస్యలను, యాంత్రీకరణ, కోతుల నివారణ చర్యలు, ట్రాన్స్పోర్టేషన్, నూతన వంగడాలు, నారు, విత్తనాల లభ్యత, డ్రిప్పు, స్ప్రింకర్లు, సబ్సిడీలు, వెటబుల్స్, స్టోర్ చేయడానికి కోల్డ్ స్టోరేజ్ యూనిట్స్ వీటిని గురించి రైతులతో చర్చించారు. ఇందులో రైతులకు ఉపయోగపడే విధంగా సంబంధిత శాఖల సమన్వయంతో పనిచేయాలి అని నిర్ణయించారు. ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం సునీల్, రాముల నాయక్, రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, గౌడుగు గంగాధర్, కె.వి నరసింహారెడ్డి, చెవిటి వెంకన్న యాదవ్, మరికంటి భవాని,కమిషన్ ఆఫీసర్స్: సెక్రటరీ కే సంధ్యారాణి, వ్యవసాయ అధికారి బి హరి వెంకట ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అరికట్టవచ్చు

**సదర్ శ్రీనును అభినందించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్**



( నందిగామ సూర్య టుడే మార్చ్ 7) ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని నందిగామ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ స్పష్టం చేశారు. శుక్రవారం నందిగామ మండల కేంద్రంలో ఉన్న శ్రీ శివ రామాంజనేయ స్వామి దేవాలయంలో నందిగామ సదర్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సదర్ శ్రీను ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ మండల కేంద్రంలో మసీదులు, దేవాలయాల్లో స్వంత ఖర్చులతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన సదర్ శ్రీనివాస్ యాదవ్ ను ప్రత్యేకంగా అభినందించారు.సీసీ కెమెరాల వల్ల భద్రతాప ప్రమాణాలు మెరుగుపడతాయని, దొంగతనాల నివారణకు, రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. సమాజ సేవలో భాగంగా సీసీ కెమెరా లను ఆలయాల్లో, మసీదుల్లో బిగిస్తున్నామని, కొందరు రాజకీయం చేస్తూ, వక్రీకరించడం వాళ్ల విజ్ఞతకే వదిలేస్తున్నామని సదర్ శ్రీను పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో కేశమోని బాలు యాదవ్, మారుతి, పూర్ణం రాములు, పులిందర్ రెడ్డి, బిస నర్సింగ్ రావు, తదితరులున్నారు.

# వేరుశెనగ మరియు కందులు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్

కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ మార్చ్ 07
కొండమల్లేపల్లిమండల కేంద్రంలోని వ్యవసాయ సబ్ మార్కెట్ యార్డ్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వేరుశెనగ మరియు కందులు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్

ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ బాలు నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వంగా ఈ రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం వేల కోట్ల రూపాయలను పంట రుణమాఫీ కోసం ఖర్చు చేసి సంపూర్ణంగా రుణమాఫీ చేశామని అన్నారు. ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులెవ్వరు దళారులను నమ్మి మోసపోవద్దు అని సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి కృషి చేస్తుందన్నీ కొనుగోలు కేంద్రాలలో రైతులు వారి పంటలను అమ్మి సరైన గిట్టుబాటు ధర పొందాలని సూచించారు.

ఈ అవకాశాన్ని రైతులు, సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలు మోసాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

రైతు భరోసా పథకం కింద రైతులకు
ఇవ్వాల్సిన 6000 రూపాయల చొప్పున ప్రభుత్వం రైతుల అకౌంట్లో జమ చేస్తున్నాం అని వెల్లడించారు.

వేరుశనగ పంట మరియు కందులకు గిట్టుబాటు ధరతో పాటు కొనుగోలు లో ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామని,ఎక్కడ కూడా జాప్యం చేయకుండా కొనుగోలు జరుగుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,%ూాజం% చైర్మన్ డాక్టర్ వెణుధర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్




ముక్కామల్ల వెంకటయ్య గౌడ్,మండల పార్టీ అధ్యక్షుడు వేమన్ రెడ్డి, మాజీ ఎంపీపీలు మేకల శ్రీనివాస్ ,గోవింద్ యాదవ్, బిక్కు నాయక్,మాజి వైస్ ఎంపీపీ వేంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ లాలు నాయక్,నారాయణ,మార్కెట్ సెక్రెటరీ కిరణ్ కుమార్,యువజన కాంగ్రెస్ నాయకులు,ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గంప ప్రవీణ్ కుటుంబాన్ని పరామర్శించిన స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**మృతదేహాన్ని స్వదేశానికి రప్పించేందుకు అన్ని విధాల ప్రభుత్వం సహాయం చేస్తుంది**

**ఎయిర్పోర్ట్ , పోలీస్ అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే**



షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (మార్చి 7): అమెరికాలో హత్యకు గురైన కేశంపేట మండల కేంద్రంలో, గంప రాఘవులు కుమారుడు గంప ప్రవీణ్ కుటుంబాన్ని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శుక్రవారం కేశంపేట లోని తన స్వగృహము కు వెళ్లి పరామర్శి ంచారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, వారి కి అన్ని విధాల ప్రభుత్వం సహకరిస్తుందని ఓదార్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా స్పందించి ఎయిర్ పోర్ట్, పోలీస్ అధికారులతో, పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి అన్ని విధాల యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకొని, గంప ప్రవీణ్ మృతదేహాన్ని వీలైనంత త్వరగా భారత్‌కు రప్పించేందుకు అధికారులతో మాట్లాడి వీలైనంత తొందరగా సొంత గ్రామానికి తీసుకురావడానికి అన్ని చర్యలు తీసుకు ంటున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే గారి వెంబడి గంప ప్రవీణ్ కుటుంబ సభ్యులను పరామర్శించి నా పల్లె ఆనంద్ ,శ్రీధర్ రెడ్డి, గూడ విరేశం, జగదీశ్వరప్ప, తాండ్ర శ్రావ ణ్ రెడ్డి, కోడూరు రాములు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## చెట్టుపేరు చెప్పి..కాయలమ్ముకున్న చందంగా...

### - రాజులా రాశారూ..ఇవ్వడం..మరిచారు.

### దాతలు మీకిది తగునా..?

(నందిగామ సూర్య టుడే మార్చ్ 7)
ఆలులేదు సోలులేదు కొడుకు పేరు సోమలింగం అన్నట్లు..
పేరు గొప్ప ఊరు దిబ్బగా.. చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకున్న చందంగా మారింది పరమపవిత్ర అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణ దుస్థితి. రంగారెడ్డి జిల్లా నందిగామ మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయ పునర్నిర్మాణం కోసం అయ్యప్ప ఆలయ కమిటీ గురుస్వామి, గురుబ్రహ్మ శ్రీశ్రీశ్రీ సతీషన్ నాయర్ శ్రీకారం చుట్టారు. అందుకు అయ్యప్ప జన్మదిన లోపల ఈ నెల 26న ఆలయ విగ్రహ ప్రతిష్ట పూర్తి చేయాలని ఆలయ కమిటీ కార్యవర్గం ప్రకటించింది. ఇదిలా ఉంటె రసీదులు రూపంలో రాసిచ్చిన నగదు చేతికి అందకపోవడంతో ఎటూ తోచక దేవాలయ కమిటీ సభ్యులు తలలు పీకుంటున్నారు.
అందుకు భిన్నంగా ఆలయ కమిటీ సభ్యులు భక్తి భావంతో ఆహోర్నిశలు శ్రమించి దాతల ద్వార విరాళాలు సేకరించారు. అయ్యప్ప పేరుతో తమకు పేరు ప్రతిష్టలు పెంపొందుతాయని ఆశించిన కొందరు నగదు రూపంలో చెల్లించగా మరికొందరు రసీదులా రూపంలో రాసిచ్చారు. మరికొందరు తామేమి దేనికి తక్కువ కాదని పోటీలు పడి









రాసుకోండని..హుకుమ్ జారీ చేస్తూ రసీదులు రాసిచ్చి ఫోటోలకు ఫోజులు ఇచ్చి పేపర్ ప్రకటనలు చేసుకొని సమాజంలో గొప్ప వ్యక్తులుగా కీర్తించబడ్డారు. అంతా ఆ దేవదేవుడే దిక్కని అయ్యప్ప భక్తజనులు మదనపడుతున్నారు..

# ఇష్టారాజ్యంగా ఇటుక బట్టీలు

## ఇటుక బట్టీలు తొలగించాలని హైదరాబాద్ ప్రధాని రహదారిపై నసర్లపల్లి గ్రామస్తుల ధర్నా.

## స్పందించి ఇటుక బట్టీలను పరిశీలించిన తహసీల్దార్ రమాకాంత్ శర్మ.



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ మార్చి 7 చింతపల్లి మండలం నసర్లపల్లి గ్రామ చౌరస్తా వద్ద శుక్రవారం హైదరాబాద్ ప్రధాన రహదారిపై ఇటుక బట్టీలను తొలగించాలని గ్రామస్తులు భారీ ఎత్తున ధర్నాచేశారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం నసర్లపల్లి గ్రామంలో సుమారు 200 ఎకరాల్లో గ్రామం చుట్టు ముట్టూ ఇటుక బట్టీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దానివలన గ్రామంలో అనారోగ్య సమస్యలు ఏర్పడి చిన్నపిల్లలకు, వృద్ధుల కు, గర్భిణీ స్త్రీలకు, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, క్యాన్సర్ బారిన పడుతున్నారు. ఇటుక బట్టీల వ్యర్ధాల వలన నీరు కలుషితమై బర్రెలు, పశువులు, గొర్రెలు, మేకలు, తదితర మూగ జీవాలు జబ్బుపడి చనిపోతున్నాయని, బట్టీల చుట్టుపక్కల వ్యవసాయదారులు పనిచేసుకోలేక ఇబ్బందులు పడుతున్నారని, ఇటుకల తరలించే క్రమంలో రోడ్లన్నీ పూర్తిగా ధ్వంసం అయ్యాయని చుట్టుపక్కల ఉన్న వ్యవసాయదారులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొనసాగిస్తున్న ఇటుక బట్టీలకు నసర్లపల్లి గ్రామపంచాయతీ నుంచి ఎటువంటి పర్మిషన్ లేకుండా భారీ ఎత్తున ఇటుకలు తయారుచేసి సొమ్ము చేసుకుంటూ ప్రభుత్వ ఆదాయానికి వ్యాపారులు గండి కొడుతున్నారని ఆరోపిస్తున్నారు. గ్రామ ప్రజలకు ప్రమాదకరమైన ఈ ఇటుక బట్టీలను సంబంధిత అధికారులు ఫీల్డ్ మీదికి వచ్చి పరిశీలించి గ్రామస్తుల అభిప్రాయాన్ని సేకరించి న్యాయపరంగా ఇటుకల బట్టీలను తొలగించాలని పలుమార్లు గ్రామపంచాయతీ ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. కలెక్టర్, తహసిలాద్ర్, మండల అభివృద్ధి అధికారి, ఆర్డీవో, లోక్ అదాలత్, విజిలెన్స్, ఎమ్మెల్యేలకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదన్నారు. నసర్లపల్లి గ్రామ ప్రజలకు ఓపిక నశించి శుక్రవారం ఉదయం 9 గంటలకు హైదరాబాద్ కు వెళ్లే రహదారి నసర్లపల్లి చౌరస్తా పై గ్రామస్తులు ధర్నా చేశారు. విషయం తెలుసుకున్న తహసిల్దారు రమాకాంత్ శర్మ ధర్నా చేస్తున్నటువంటి గ్రామస్తుల వద్దకు చేరుకొని వారి సమస్యలను విని ఇటుక బట్టీల వద్దకు కాలినడకన వెళ్లి పరిశీలించారు. సంబంధిత అధికారులకు ఫోన్ చేసి విషయం తెలుసుకున్నారు. మార్చి 11వ తేదీ సంబంధిత మైనింగ్ ఏడి అధికారి ఫీల్డ్ మీదకు వచ్చి నసర్లపల్లి గ్రామ ప్రజల సమక్షంలో ఇటుకల బట్టీల యజమానులను పిలిపించి సమస్యను పరిష్కరిస్తామని తెలుపగా గ్రామస్తులు సద్దుమణిగారు.

ఈ కార్యక్రమంలో నసర్ల పల్లి మాజీ సర్పంచ్ పున్ రెడ్డి సుమతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్, గుండ్లపల్లి వెంకటేష్, తోడేటి రవి, నల్ల శ్రీకాంత్ జాంబవ్, నడ్ల వెంకటయ్య, శ్రీశైలం, డీలర్ వెంకటయ్య, రాసిక శివ, రాసిక విష్ణు, నల్ల వెంకట రమణ, నల్ల అంజయ్య, ఎలిమినేటి శేఖర్, నల్ల శ్రీను, నల్ల కాశయ్య, ఆదినారాయణ, సిరమోని రాజు, కొడిదాల వెంకటయ్య, డబ్బా కొట్టు ఆంజనేయులు, నల్ల అంజయ్య, షేక్ నజీ,ర్ షేక్ అబ్బాస్, వేణు, శ్రీకాంత్, ఎలిమినేటి సైదులు పల్లె మొగలాన్, నల్ల సైదులు, నల్ల రమేష్, నల్ల మధు, నీలం గణేష్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ వృద్ధాశ్రమంలో మాధవి- రమేష్ పెళ్లిరోజు వేడుకలు



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 7 పుట్టినరోజు, పెళ్లిరోజు వేడుకలంటే కుటుంబ సభ్యులు, బంధు మిత్రులే గుర్తుకు వస్తారు. కొంతమంది మాత్రం తమ పుట్టినరోజును, పెళ్లిరోజును అనాథలతో, వృద్ధాశ్రమంలోని పెద్దలతో జరుపుకుంటుంటారు. మాధవి -రమేష్ కూడా ఆ కొద్దిమంది జాబితాలో ఉంటారు. చింతపల్లి మండల కేంద్రానికి చెందిన సొల్లేటి శంకరాచారి గత కొన్నేళ్ళుగా నిర్వహిస్తున్న ఆదర్శ వృద్ధాశ్రమంలో శుక్రవారం శ్రీ మాధవి-రమేష్ గార్ల పెళ్ళిరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసంధర భముగా ఆదర్శ వృద్ధాశ్రమంలోని అనాధవృద్ధులు, మానసిక వికలాంగుల సమక్షంలో దంపతులిద్దరూ కేక్ కటింగ్ చేసి అన్నదానము, స్వీట్లు వితరణ చేశారు. ఈ సందర్భంగా మాధవి రమేష్ మాట్లాడుతూ వృద్ధాశ్రమాన్ని నిర్వహించాలంటే చాలా కష్టంతో కూడు కున్న పనిఅని, వృద్ధులను మానసిక వికలాం గులను చిన్న పిల్లల్లా సాకాలని, ఈ బాధ్యతను సక్రమంగా నెరవేరుస్తున్నందుకు శంకరాచారి దంపతులను అభినందించారు. వృద్ధులు, కమిటీ సభ్యులు, సిబ్బంది శివప్రసాద్, దంపతులిద్దరూ పిల్లాపాపలతో ఆయురారోగ్యాలతో చిరకాలం జీవించాలని ఆశీర్వదించి అన్నదాత సుఖీభవ అని అభినందించారు.

# గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి

## ఈ బడ్జెట్ సమావేశాల్లోనే 26 వేల కనీస వేతన అమలు చేయాలి:

## సిఐటియు చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనంజయ



చండూర్ మార్చి 7 (సూర్య టుడే): రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా నేరుగా బ్యాంక్ అకౌంట్ లోనే కార్మిక ఖాతాలో వేస్తా అన్న వేతనాలు రెండు నెలలుగా పెండింగ్ లో ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలని సి.ఐ.టి.యు. చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనంజయ డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సి.ఐ.టి.యు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చండూరు ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి, అనంతరం సూపర్డెంట్ కు నరసింహకు మెమోరండం ఇచ్చారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల ముందర మేం అధికారంలోకి వస్తే కనీస వేతనాలు అమలు చేస్తాం అర్హత కలిగిన వాళ్ళను పర్మినెంట్ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం అవి అమలు చేయకపోగా నెలలు తరబడి వేతనాలు పెండింగ్ లో ఉంటున్నాయని విమర్శించారు. పెరిగిన ధరలతో చాలీచాలని వేతనాలతో అవి సకాలంలో రాక గ్రామపంచాయతీ కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం గ్రీన్ ఛానల్ ద్వారా ఇస్తామన్న వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజా పాలనలో పెట్టబోయే రాష్ట్ర బడ్జెట్ లో గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు నిర్ణయించాలని అర్హత కలిగిన వాళ్లను పర్మినెంట్ చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి నాంపల్లి శంకర్, ఉపాధ్యక్షులు వెంకటాచారి, బిక్షమయ్య, దాసరి కృష్ణయ్య, నాగిళ్ళ లక్ష్మయ్య, నాగేష్, రాములు,నారపాక యాదయ్య, రాజు,సత్తిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి మహాసభ ను విజయవంతం చెయ్యాలి



చండూర్ మార్చి 7 (సూర్య టుడే): ఈ నెల 9 న హైదరాబాదు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో జరిగే 17 వ అఖిలభారత పద్మశాలి మహాసభ 8 వ తెలంగాణ ప్రాంత పద్మశాలి మహాసభలను విజయవంతం చేయాలని గట్టుప్పల్ చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అందే రాము కోరారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు రుణమాఫీ చెయ్యాలని కోరారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన చేనేత కార్మికుల త్రిఫ్ట్ పథకాన్నీ అర్హులైన వారందరికీ వర్తింపజేయలని కోరారు. ఆదివారం జరిగే పద్మశాలి మహాసభకు పద్మశాలి కుల బంధావులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు.